ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 29.05.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కొమురం భీం స్ఫూర్తితో దేశంలోని గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం కృషి చేస్తుందని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అన్నారు.
2. యాసంగి వరి సేకరణలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.
3. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద భవిష్యత్ అవసరాలకు అనుగుణం గా సౌకర్యవంతమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
4. హైదరాబాద్ బంజారా భవన్ లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇంక్యుబేటర్ కేంద్రాలను ఈరోజు మంత్రి సీతక్క ప్రారంభించారు.

గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

దేశంలోని గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం కృషి చేస్తుందని కొమరం భీమ్ స్ఫూర్తిగా ఆదివాసీల హక్కుల రక్షణకు కట్టుబడి ఉందని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా కొమరంభీం పుట్టిన ఊరు రౌటసంకెపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి పాల్గొన్నారు . ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ .. ఆదివాసీల సంస్కృతి ఎంతో గొప్పదని కొమరం భీం పోరాట స్ఫూర్తిగా దానిని కాపాడుకోవాలన్నారు.

బైట్- గవర్నర్

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

సెంబర్ వన్

యాసంగి వరి సేకరణలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు ప్రకటించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు , పొన్నం ప్రభాకర్ , మహమ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి సచివాలయంలో విలేకరుల సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు అరవై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ జరిగిందని , దేశంలో జరుగుతున్న మొత్తం యాసంగి వరి సేకరణలో తెలంగాణ వాటా అరవై

శాతంగా ఉందని మంత్రి తెలిపారు. సీజన్ ముగిసే నాటికి ఇది డెబ్బై అయిదు శాతానికి చేరుకుంటుందని ఆయన అన్నారు. తెలంగాణ అరపై లక్షల మెట్రిక్ టన్నుల సేకరణతో అన్ని రాష్ట్రాలకంటే చాలా ముందుందని , ఎఫ్‌సీఐకి అత్యధికంగా బియ్యం సరఫరా చేస్తున్న రాష్ట్రంగా కూడా తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని మంత్రి చెప్పారు.

డెస్క్

పొంగులేటి

పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన , భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈరోజు అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమూనా డిజైన్లను పరిశీలించి పలు మార్పులు , సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

సీతక్క

మహిళలను కోటీశ్వరులను చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైదరాబాద్ బంజారా భవన్ లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇంక్యుబేటర్ కేంద్రాలను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడ్ ఇన్ తెలంగాణ.. మేడ్ బై వుమెన్ నినాదం మార్కెట్ ను శాసించాల ని సీతక్క తెలిపారు. మహిళల చేతుల్లో కేవలం బ్యాంక్ పాస్‌బుక్స్ మాత్రమే కాకుండా పరిశ్రమలు, వ్యాపారాలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ప్రతిభకు , ఆలోచనలకు, వ్యాపార కలలను సాకారం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. BITS పిలానీ, T-Hub భాగస్వామ్యంతో రెండు ప్రత్యేక ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంక్యుబేటర్‌కు 10 కోట్ల 70 లక్షల రూపాయలు కేటాయించామని తెలిపారు. 300 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు.

డెస్క్

బకాయిలు

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి సుదీర్ఘ కాలంగా ఉన్న బకాయిల్లో తొలివిడతగా 2వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. ఈ

నిధులతో రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిల మొత్తాన్ని వంద శాతం చెల్లించారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి మే 2025 వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా చెల్లించారు. వంద రోజుల్లో 6వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈరోజు తొలివిడత బకాయిలు విడుదల చేసింది. మిగిలిన 4వేల కోట్ల రూపాయల బకాయిలను కూడా నిర్ణీత గడువులోగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి కసరత్తు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలియజేసింది.

డెస్క్

పొన్నం ప్రభాకర్

ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలనే తెలంగాణ యువత ఆశలను సాకారం చేసే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వివిధ పోటీ పరీక్షలలో యువత విజయం సాధించే దిశగా కావలసిన మెళకువలను, శిక్షణను ఉచితంగా అందిస్తూ "మేధో తెలంగాణ" సాధన దిశగా

పయనిస్తోందని, దీనికోసం పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను యువతకు అందుబాటులోకి తీసుకువస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులందరూ కరెంట్ అఫైర్స్ పైన సాధికారత సాధించే లాగా

"వార్షిక 2025" ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో కరెంట్ అఫైర్స్ మాత్రమే కాక భారత రాజ్యాంగం , శాస్త్ర సాంకేతిక విజ్ఞానం , భౌగోళిక శాస్త్రం , భారతదేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర, ఉద్యమం వంటి విశేషాలు ఉన్నాయన్నారు.

డెస్క్

మంత్రి శ్రీధర్ బాబు

ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని , తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఐటి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు రైతులపై రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. మంథనిలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ గోదాములు సరిపోకపోతే ప్రైవేట్ గోదాములు ఉపయోగిస్తామన్నారు.

సంతోష్ కుమార్, పెద్దపల్లి పీటీసీ

రేవంత్ తో భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు సమాచార కమిషనర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీఐ కార్రకలాపాల గురించి ముఖ్యమంత్రికిసమాచార కమిషనర్లు తెలియజేశారు.

డెస్క్

మంత్రి వాకిటి

ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే గురువులు నాణ్యమైన విద్య అందిస్తున్నారని రాష్ట్ర క్రీడా , పాడి పరిశ్రమాభివృద్ధి , పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేటలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

Byte: మంత్రి వాకిటి శ్రీహరి

Mahabubnagar, పీటీసీ

ఆది శ్రీనివాస్

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పలు మహిళా సంఘాలకు 40 కోట్లకు పైగా విలువైన చెక్కులను ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

బైట్- ఆది శ్రీనివాస్

పీటీసీ, సిరిసిల్ల జిల్లా

12 ఏళ్లు

నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా .. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర విభాగం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించి నట్లు.. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతం రావు వెల్లడించారు. జూన్ 7వ తేదీతో మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో , రాష్ట్ర, జాతీయ అధ్యక్షుల సూచనల మేరకు 'విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం' అనే అంశాల ప్రాతిపదికన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్ ', యోగా దినోత్సవం , ఎగ్జిబిషన్లు, సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

డెస్క్

వాతావరణం

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో రెండ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడనుందని తెలిపింది. అలాగే

రెండు రోజులపాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈరోజు , రేపు రాష్ట్రంలోని కొన్ని ఉత్తర , తూర్పు జిల్లాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

డెస్క్

జూరాల ప్రాజెక్ట్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు జలాశయంలోకి నీటి ప్రవాహం వచ్చి చేరుతుంది. రెండు రోజులుగా పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా జలాశయంలోకి 880 క్యూసెక్కుల నీరు చేరుతుంది.

జోగులాంబ గద్వాల జిల్లా, పీటీసీ

ధాన్యం రవాణా- జనగామ

ఇసుక ట్రాక్టర్లను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా అధికారులను అదేశించారు. ఈ రోజు ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు.

పీటీసీ, జనగామ జిల్లా

తడిసిన ధాన్యం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు     నల్గొండ  జిల్లాలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షానికి ధాన్యం తడిసిందని,  అయితే అలాంటి  ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షానికి ధాన్యం తడిసిన రైతులు అధైర్య పడవద్దని చివరి గింజ ఎవరకు కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

పీటీసీ నల్లగొండ జిల్లా

యువతకు ఉద్యోగాలు

యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. జాతీయ ఎస్సీ    , ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపారవేత్తల అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ,....  ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు  ,  ప్రోత్సాహక పథకాలను

సద్వినియోగం చేసుకొని యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు.

పీటీసీ నల్లగొండ జిల్లా

మొక్కజొన్న

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. గత రాత్రి కురిసిన వర్షాల కారణంగా తడిచిన మొక్కజొన్న నిల్వల వివరాలను అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నిల్వలను , నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.

పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం

గిరిజన యువతి

నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు సెక్టార్ స్కిల్ కౌన్సిలింగ్ ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈరోజు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జూమ్ సమావేశం నిర్వహించి జిల్లాలోని ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు సెక్టార్లలో 25 రకాల కోర్సుల్లో 2 వేల 500 మంది గిరిజన యువతకు 90 రోజులపాటు శిక్షణలు అందిస్తామని తెలిపారు.

పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం

దీన్ దయాళ్

సూర్యాపేట జిల్లాలో జరిగిన 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026' శిబిరంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దేశమే ప్రథమం అనే సిద్ధాంతంతో పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తల త్యాగాలు , రక్తపాతం, నక్సలైట్లు, జిహాదీల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల బలిదానాల వల్లే నేడు దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు కొలువుదీరాయ ని అన్నారు. గత 12 ఏళ్లలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి సుమారు రూ. 13 లక్షల కోట్లను కేటాయించిందని ఆయన వివరించారు.

డెస్క్